నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ　సంపుటి: 11　సంచిక: 491　ఆదివారం, 06 అక్టోబర్, 2024　పేజీలు - 8　వెల : 3/-









నాలుగు కార్పొరేషన్లుగా

## హైదరాబాద్

- ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్నజనాభా మొత్తాన్ని పరగిణనలోకి తీసుకుంటే.. కోటిన్నర వరకూ ఉంటారు
- ఇప్పటికే గ్రామాలుగా ఉన్న వాటిని సమీప మున్సిపాలిటీల్లో విలీనం
- ప్రభుత్వం ఇప్పుడు ఔటర్ మొత్తాన్ని గ్రేటర్ పరిదిలోకి తేవాలని ప్రాథమికంగా నిర్ణయం
- ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 30 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా చేయాలని ప్రభుత్వం మొదట ప్రణాళికలు సిద్ధం

ప్రాణాలు తీసిన

## ఆన్‌లైన్ బెట్టింగ్

- ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు..
- సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు.
- అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు




నిజామాబాద్

ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. సులభంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక .

## కలుషిత నీరు తాగి 500 మందికి పైగా అస్వస్థత

- సెప్టెంబర్ 30న రెండు వార్డులకు సరఫరా అయిన నీటిలో వ్యాధికారిక 'సాల్మొనెల్లా బాసిలరీ' లక్షణాలు
- ప్రత్యేక వైద్య బృందాన్ని పంపడంతో 56 కేసుల్లో ఈ బ్యాక్టీరియా కనుగొనట్టు వెల్లడి
- తగిన మందులు ఇవ్వడంతో బాధితులు కోలుకున్నారు
- నీరు కలుషితం కావడానికి వాటర్ ట్యాంకు మెయింటెన్స్ సరిగా లేకపోడమే కారణమని స్థానికులు ఆరోపణ
- కర్ణాటకలోని ఉడిపి జిల్లా ఉప్పుండలో ఘటన





మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల

## నోట్లోనే ఉంది

- రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు..
- మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు
- రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట.
- రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు
- కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి
- అందుకు మూసీ పథకం పెట్టిండు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రంగారెడ్డి

మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా వ్యవహరిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ ప్రభుత్వం ఈ పది నెలల్లో కొత్తగా సాధించింది ఏం లేదు..

హైడ్రా ఆర్డినెన్స్‌కు

## గవర్నర్ ఆమోదం

- గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత
- అధికారి లేదా ఏజెన్సీకి అప్పగించే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ
- అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దింపింది జూలై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు
- జీహెచ్ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ



హైదరాబాద్

హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కు అధికారికంగా హైపవర్స్ వచ్చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన హైడ్రా ఆర్డినెన్స్‌కు గర్నవర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. హైడ్రా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ ఆర్డినెన్స్‌పై సంతకం చేసిన గవర్నర్ శనివారం గెజిట్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దింపింది. జూలై 19న జీవో .



## చేసిందంతా చేసి ఇప్పుడు తలవంచుకుంటే ఏం లాభం?

- మోదీపై రాహుల్ విసుర్లు
- శివాజీ సందేశం దేశప్రజలందరికీ వర్తిస్తుంది
- ఛత్రపతి శివాజీ మహరాజు, షాహు మహారాజ్ వంటి వీర యోధులు లేకుంటే అసలు రాజ్యాంగమే ఉండేది కాదు
- అలాంటి రాజ్యాంగాన్ని, కీలక సంస్థలను బీజేపీ ప్రభుత్వం నీరు గారుస్తోంది
- ఆయా సంస్థలను నాశనం చేస్తూ ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజం ఉండదు




## పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

- రూ.20,000 కోట్ల మొత్తాన్ని విడుదల చేసిన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ
- మధ్యవర్తల ప్రమేయం లేకుండా దేశవ్యాప్తంగా 9.4 కోట్ల మంది రైతులకు నేరుగా వారి అకౌంట్లలోనే ఈ మొత్తం జమ
- ఇక ఇప్పటి వరకు రూ.3.45 లక్షల కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది
- కిసాన్ నిధులు సమ కాని రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచన

మూసీ నిర్వాసితులు

# అధైర్యపడొద్దు

- నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మూసీ నిర్వాసితులపై సీఎం రేవంత్ కీలక ప్రకటన..
- ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొద్దు
- కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగింది
- మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావు
- పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదు



హైదరాబాద్

మూసి నిర్వాసితులను ఆదుకునే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుందన్నారు. ఎవరినీ అనాదలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు సీఎం. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొదని, వారి ఫామ్ హౌజ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు




ఏడు పథకాలకు

## ఒకటే కార్డు

- పతిష్టాత్మకంగా చేపడుతున్న వన్ స్టేట్ వన్ డిజిటల్ కార్డు
- మరో రెండు రోజుల్లో ముగియనున్న పైలెట్ సర్వే
- ఓ వైపు ఈ సర్వేలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు కార్డు ఎలా ఉండాలనే విషయంపై అధికారులు కసరత్తు
- ఆధార్ కార్డు మాదిరిగానే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందని సమాచారం

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన్ స్టేట్ వన్ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే మరో రెండు రోజుల్లో ముగియనుంది. ఓ వైపు ఈ సర్వేలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు కార్డు ఎలా ఉండాలనే విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇది కూడా ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఆధార్ కార్డు మాదిరిగానే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుందని అంటున్నారు. తెలంగాణలో తీసుకొస్తున్న ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో కుటుంబానికి చెందిన .

# అనాథవృద్ధులకు దసరా కానుకలు

- బగిలీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీ ..
- వృద్ధులకు బాసటగా ఫౌండేషన్ కార్యక్రమం..




కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడున్న ఫౌండేషన్ ఫౌండర్ నర్సింగ్ సాగర్



వృద్ధులకు కొత్త బట్టలు అందజేస్తున్న బగిలీస్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ నర్సింగ్ సాగర్

నర్సాపూర్:వాస్తవ తెలంగాణ న్యూస్: వృద్ధాశ్రమంలో ఉంటూ కాలం వెళ్లదీస్తున్న పండుటాకులకు బగిలీస్ ఫౌండేషన్ భరోసా కల్పించింది. కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ.. ఎవరు చెంత లేక ఆశ్రమంలో నివాసముంటున్న వృద్ధులకు బగిలీస్ ఫౌండేషన్ దసరా కానుకలను అందజేసింది. నర్సాపూర్ లోని విజన్ వృద్ధాశ్రమంలో ఉన్న 50 మంది వృద్ధులకు రానున్న దసరా పండుగను పురస్కరించుకుని కొత్త బట్టలను అందజేసింది. బగిలీస్ ఫౌండేషన్ ఫౌండర్ నర్సింగ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్త బట్టలు అందుకున్న వృద్ధులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ సాగర్ మాట్లాడుతూ.. కుటుంభ సభ్యులతో కలిసి సంతోషంగా ఉండాల్సిన పెద్దవారు ఇలా ఎవరు తోడు లేకుండా వృద్ధాశ్రమంలో ఉంటు కాలం వెల్లదీస్తుండడంతో వారికి పండుగ వాతావరణంలోనైన బగీలీస్ ఫౌండేషన్ తోడుగా ఉందని కొంత భరోసా కల్పించేందుకు ప్రయత్నించామని తెలిపారు. సమాజ హితం.. సేవే అభిమతంగా బగిలీస్ ద్వారా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



కొత్తబట్టలను అందుకున్న వృద్ధులు

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అడ్వైజర్ కవిత, సభ్యులు స్వాతి, లక్ష్మణ్, లింగన్న, పారాలీగల్ వాలంటీర్ లలిత, ఆశ్రమ నిర్వహకురాలు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు,మాజీ కేంద్ర మంత్రి శ్రీ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఘన నివాళులు

**– కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..**



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శివకుమార్ స్వాతంత్ర్య సమర యోధుడు కేంద్ర మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ గడ్డం వెంకటస్వామి (కాక) జయంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ బట్టు నాగిరెడ్డి తో కలిసి ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ తొలి, మలిదళ ఉద్యమ వీరుడు,సింగరేణి బాంధవుడు, కార్మిక పక్షపాతి, కేంద్ర మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర మాజీ మంత్రిగా,కార్మికుల పేదల పక్షపాతిగా నిలిచారని రాష్ట్రానికి పీసీసీ చీఫ్ గా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఆయన సుదీర్ఘకాలం కాలం సేవలు అందించారని. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఏడుసార్లు ఎంపీగా సేవలందించారని.. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన కాక మలిదశలో తన చిరుకాల స్వప్నం సహకారం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలోఅత్యుతన్నతమైన సీడబ్ల్యూసీ సభ్యుడి పదవిని వదులుకున్నారని ఆయన ఆశ,శ్వాస అయిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్లారా చూసి అయినా ఈ లోకాన్ని వీడారని.. భారతదేశం కీర్తి కిరీటం ఆ మహనీయుడని,తెలంగాణ గుండెచప్పుడు ఆమహనీయుడని సామాన్యుడి గుండెకాయ ఆయనని, గరీబోళ్ల గుండెచప్పుడు కాక.. స్వర్గీయ శ్రీ వెంకట స్వామి కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కౌడే మహేష్ కురుమ, సముద్రం సాయి కుమార్, మున్సిపల్ కమీషనర్ బట్టు నాగిరెడ్డి,శానిటేషన్ ఇన్స్పెక్టర్స్ శంకర్,శ్రీనివాస్,మేనేజర్ శ్రీదేవి, ఆర్పీలు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవి సీజన్ ధాన్యం కొనుగోలు పై
# అధికారులతో మంత్రి సమీక్ష

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినది. రవి సీజన్లో ధాన్యం కొనుగోలుపై జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను అభ్యంతరాలు లేకుండా కొనుగోలు చేయాలని సన్న రకాలను దొడ్డు రకం ధాన్యాలను విడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచాలని తెలిపారు.

జిల్లాలో ప్రతి రైతు నాయొక్క ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు అని అభ్యంతరాలు రాకుండా వ్యవసాయ అధికారులు అందరూ చూసుకోవాలని ఆయన తెలిపారు. అందరూ అధికారులు గట్టిగా పనిచేసి కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టి సరైన పద్ధతిలో ధాన్యాలు సేకరించి వారికి 45 రోజుల్లోనే డబ్బులు వచ్చేలా ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి అలంకరించి వరుస భాగంలో పెట్టి పాడారు. కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ పండుగలను ప్రతి ఒక్కరికి తెలుపాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బతుకమ్మ పండుగ అంటేనే పిల్లలు మర్చిపోయే పరిస్థితి వస్తుందని ప్రస్తుత రోజుల్లో బతుకమ్మ పండుగను అందరికీ తెలియజేయడమే తమ ఉద్దేశమని ఆయన తెలిపారు. తంగేడు పూలు గునుక పూలు ఇతర పూలతో బంతిపూలతో అలంకరించి పిల్లలు పెద్దలు బతుకమ్మ ఆడుతుంటే ప్రతి ఊర్లో సంతోషంగా ఉండేదని ఆయన తెలిపారు. నేటి సమాజంలో యువత కూడా ఆటలపై ఆసక్తి తగ్గిందని ఆయన తెలిపారు. ఈరోజు బియ్యం బతుకమ్మలతో బియ్యంతో చేసినటువంటి పాయసం గౌరమ్మకు నైవేద్యంగా పెట్టి బతుకమ్మలను సాగనంపుతారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు కాలనీ ఆడపడుచులు అందరూ పాల్గొన్నారు.

## భవిత జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో భావిత జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి బ్రతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజ్ గ్యారెడ్డి సత్యనారాయణ అధ్యాపకులు విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు

## కెసిఆర్ ఇంటిముందు దీక్ష చేస్తాను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఇంటి ముందు హరీష్ రావు దీక్ష చేస్తే నేను కూడా మాజీ సీఎం కేసీఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తానని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రుణమాఫీ విషయంలో హరీష్ రావుతో తాను బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. టిఆర్ఎస్ 9 సంవత్సరాల పాలనలో ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారని ప్రశ్నించారు. వాళ్లు చేసింది ఏమి లేదు చెరువులలో ఇల్లు కట్టించడం నాళాలపై ఇల్లు కట్టించడం డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఇవ్వకపోవడం మైనింగ్ మాఫియాలు చేయడం వాళ్లకు ఉన్నటువంటి అలవాటు అని జగ్గారెడ్డి స్పందించారు.

తొమ్మిది సంవత్సరాలు పాలించినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమందికి ఇల్లు కట్టించారని ఆయన అడిగారు. హరీష్ రావు సవాల్ వేస్తే భయపడేది లేదని దీక్షకు దీక్ష చేస్తామని ఆయన బహిరంగంగా తెలిపారు.



# ఆడపిల్లల అతిపెద్ద పండగ బతుకమ్మ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... ఆడపిల్లల ఆత్మగౌరానికి ప్రతీకగా బతుకమ్మ ఈ సృష్టికి మూలమైన మహిళలను అగ్రభాగాన నిలిపే పండుగ పకృతిని పూజించే గొప్ప పండగ బతుకమ్మ తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన పండగ బతుకమ్మ అనడంలో ఎలాంటి అతిశక్తి లేదు. అన్నం పెట్టి మట్టిని గౌరవిస్తూ, పూలను పూజిస్తూ మహిళలంతా కలసి ఆడి పాడటం ఒక బతుకమ్మ పండుగలోని మనకు అవుపిస్తుంది ఆడపిల్లలను బతుకమ్మ అని కోరుకునే పండగ అందుకే దీన్ని మహిళల పండుగ అంటారు.

### కనుమరుగై పోతున్న బతుకమ్మ పండుగ మర్చిపోయిన ప్రభుత్వాలు

తెలంగాణ అంటేనే బతుకమ్మ అంటే తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రపంచ ఖ్యాతిగాంచిన మన బతుకమ్మ పండుగను నేటి కాంగ్రెస్ సర్కార్ మరచిపోయింది. ఆడబిడ్డల అతిపెద్ద వేడుక అయినా బతుకమ్మ పండుగకు కనీస ఏర్పాట్లు చేయకుండా చిన్నచూపు చూస్తుంది. ఎన్నికల్లో మహిళల ఓట్లతో గెలిచి.. ఇప్పుడు ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మను పక్కన పెట్టేసింది. బతుకమ్మను పక్కనపెట్టి హైడ్రా పేరుతో కూల్చుడు సంబరంలో కాంగ్రెస్ సర్ గారు పడిందని బతుకమ్మలు ఆడుతున్న ఆడబిడ్డలు తెలుపుతున్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆడబిడ్డలకు ఇస్తామన్నటువంటి సంక్షేమ పథకాలు ఏవి కూడా అందడం లేదని బస్సు టికెట్ తప్ప వేరే సంక్షేమ పథకాలు ఏవి అందడం లేదని ఆడబిడ్డలు పేర్కొన్నారు. ఇలాంటి అప్పుడు పేదవారి ఇళ్లను కూల్చేసి పేదవారి కడుపున కొట్టి ధనవంతులకు మేలు చేస్తున్నటువంటి సర్కార్ను ఏమని పిలవాలో తెలవడం లేదని ఆడబిడ్డలు వాపోతున్నారు. బతుకమ్మ సంబరాలను మరుగున పడేసింది అని మహిళలు ఆరోపిస్తున్నారు.

# బాలా త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక పూజలు

**– పూజల్లో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగి బాబూలాల్ కుటుంబ సభ్యులు**



జిన్నారం మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు శుక్రవారం రాత్రి అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి బాబూలాల్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పులిహోర, పంచామృతం, పూరి, వడ, పాయసం వంటి ఐదు నైవేద్యాలను సమర్పించారు. గత 18 సంవత్సరాలుగా అమ్మవారి ప్రత్యేక పూజల్లో రిటైర్డ్ ఉద్యోగి బాబూలాల్ కుటుంబ సభ్యులు పాల్గొంటున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిన్నారం గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, మహిళలు, చిన్నారులు భక్తులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణా, శాకాంబరి దేవి అలంకారాల్లో భద్రకాళి అమ్మవారు



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండలం గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడవరోజు భద్రకాళి అమ్మవారు అన్నపూర్ణాదేవి శాకాంబరి దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వెంకటస్వామికి నివాళులర్పించిన మంత్రి.




సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ వెంకట స్వామి గారి తన జీవితాంతం పేదల ప్రజల కోసం కృషి చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. వెంకట స్వామి జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి శనివారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కూడా కృషి చేసినట్లు తెలిపారు. వెంకటస్వామి అన్ని వరదలకు తట్టుకొని ప్రత్యేక తెలంగాణ కోసం నిర్బడటం లేకుండా కృషి చేశారని ఆయన తెలిపారు. ఆయన కృషి వల్ల పేద ప్రజలు సంక్షేమ పథకాలు పొందుతున్నారని అలాంటి మనిషిని ఎప్పుడూ కూడా మర్చిపోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో ఘనంగా చండీహోరం అన్నపూర్ణ దేవి కి ప్రత్యేక పూజలు

**– 26 సంవత్స రాలుగా కార్యక్రమాలు**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మహంకాళి దేవాలయంలో శనివారం దేవీ నవరాత్రుల భాగంగా చండీ హవనం అమ్మవారికి అన్నపూర్ణాదేవి అవతారంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను పురోహితులు ఉదయ్ కుమార్ శర్మ నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సేవా సమితి నిర్వాహకులు వైభవితంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుమారు 2000 పైగా భక్తులు హాజరై అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతిరోజు విశేష పూజలతో కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు మహా లింగార్చన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం అమ్మవారికి ప్రతినిత్యం కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. అమ్మవారి దీక్ష కార్యక్రమంలో మహిళామాతలు సుమారు 50 వరకు స్వాములు 200 పైగా అమ్మవారి మాల ధరించి నిత్యం బుజా కార్యక్రమాలలో వివిధగా పాల్గొంటున్నారు.

# అక్రిడేషన్ జర్నలిస్టుల లిస్ట్ అందజేత



వాస్తవ తెలంగాణ,పటాన్ చెరువు: ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడిటేషన్ జర్నలిస్టుల లిస్టును సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం సీఐ సుధీర్ కుమార్ ను శుక్రవారం పటాన్ చెరు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్రిడేషన్ జర్నలిస్టుల లిస్టును సీఐకి అందజేశారు.

# గుమ్మడిదల:అన్నపూర్ణ శాకాంబరీ అలంకారంలో అమ్మవారు

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ: గుమ్మడిదల మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో భద్రకాళి అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు శనివారం అన్నపూర్ణాదేవి శాకాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



# అక్రమ కక్షలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



జిన్నారం,వాస్తవ తెలంగాణ: జిన్నారం మండలం మాదారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న అక్రమ కక్షలపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ క్రషర్ల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విన్నవించిన ఇప్పటివరకు స్పందన లేదని ఆరోపించారు.

అధికారులు పట్టించుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# తూప్రాన్ లో ఘనంగా చండీహోరం అన్నపూర్ణ దేవి కి ప్రత్యేక పూజలు

**– 26 సంవత్స రాలుగా కార్యక్రమాలు**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మహంకాళి ేవాలయంలో శనివారం దేవీ నవరాత్రుల భాగంగా చండీ హవనం అమ్మవారికి అన్నపూర్ణాదేవి అవతారంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను పురోహితులు ఉదయ్ కుమార్ శర్మ నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సేవా సమితి నిర్వాహకులు వైభవితంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుమారు 2000 పైగా భక్తులు హాజరై అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతిరోజు విశేష పూజలతో కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు మహా లింగార్చన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం అమ్మవారికి ప్రతినిత్యం కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. అమ్మవారి దీక్ష కార్యక్రమంలో మహిళామాతలు సుమారు 50 వరకు స్వాములు 200 పైగా అమ్మవారి మాల ధరించి నిత్యం బుజా కార్యక్రమాలలో వివిధగా పాల్గొంటున్నారు.

# మానవతా దృక్పథంతో వికలాంగుడి కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**– బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం రాజీవ్ గృహకల్ప లో 34వ బ్లాక్ లో నివాసముండే ఎం. శ్రీకాంత్ అనే వికలాంగుడి యొక్క కుటుంబం చాలా కష్టంలో ఉందని తెలుసుకొని ఒక మానవతా దృక్పథంతో సోషల్ మీడియాలో చూసి ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన "బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్", ఈ సందర్భంగా కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ... కార్మికులకే కాకుండా పేద కుటుంబాలకు వికలాంగులకు చేయూతనిచ్చేందుకు నా వంతు నేను కృషి చేస్తానని అలాగే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలని నా వంతు నేను కృషి చేశానని, అలాగే ప్రతి ఒక్కరు మీ వంతు మీరు కృషి చేసి సహృదయంతో ఆదుకోవాలని అన్నారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి



పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ: ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కార్పొరేటర్ కుమార్ యాదవ్ అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని పలు కాలనీలో శనివారం ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాంతినగర్ 45 ఫీట్ల రోడ్డులో చెత్తాచెదారం వేయడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపారు. సింఫనీ కాలనీలో మురుగు కాల్వలో శుభ్రం చేయించాలని స్థానికులు విన్నవించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.

# మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా.. డబ్బులు ఇద్దామా.. ప్రభుత్వ స్థలాలు ఇద్దామా.. అని విపక్ష నేతలను సీఎం ప్రశ్నించారు.

హైదరాబాద్ నగరాన్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మంచి కోసమే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు సీఎం రేవంత్. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమని రూ. పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు.

ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలను తరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ



నిర్వాసితులకు పంచిపెడదామన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు. కేటీఆర్‌కు జన్వాడలో 50 ఎకరాల ఫామ్ హౌజ్ ఉందని.. అందులో 25 ఎకరాలు ఇవ్వాలన్నారు. 'ఇవన్నీ దోచుకున్నవే కదా? మీ తాతల నుంచి వచ్చినవి కాదు కదా? 2009 నుంచి మీ ఆస్తులు ఎలా పెరుగుతూ వచ్చాయి.' అని కేటీఆర్‌ను సీఎం రేవంత్ ప్రశ్నించారు. రేస్ కోర్సు బయటకు తరలిద్దామని.. అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీని బయటకు తరలిద్దామన్న సీఎం.. అందులో పేదలకు ఇళ్లు కట్టిద్దామని చెప్పారు. పేదలకు న్యాయం చేయడానికి ఒక కమిటీని వేస్తామని.. అందులో ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు, పొన్నం ప్రభాకర్‌ను సభ్యులుగా నియమిస్తామన్నారు. పేదల బాధ తనకు తెలుసునని.. ఏ పని చేసినా అడ్డుపడొద్దని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

**కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రియాక్షన్..**

కేటీఆర్ దీక్షపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రెండు లక్షల వరకు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం పునరుద్ఘాటించారు. రెండు లక్షలపైన రుణం ఉన్న వారికి.. పైన డబ్బులు కడితే మిగతావి ఇస్తామని చెప్పామన్నారు. రుణమాఫీ జరగలేదని కేటీఆర్ దీక్ష చేపట్టారని విమర్శించారు. రెండు లక్షల పైనున్న వాళ్లకు మాత్రమే రుణమాఫీ జరగలేదని సీఎం వివరించారు. రైతులు ఎవరూ వీరిని నమ్మొద్దని హితవు చెప్పారు రేవంత్. ఏమైనా సమస్యలుంటే కలెక్టర్‌ను కలిసి అడగాలని.. సమస్యను పరిష్కరిస్తారన్నారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారని.. చిల్లర పనులు చేస్తే చర్లపల్లి జైలుకు వెళతారని చురకలంటించారు సీఎం.

**వివేక్‌కు మంత్రి పదవి..?**

ఇదే సమయంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు మంత్రి పదవిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో వెంకట స్వామి కుటుంబం పాత్ర ఖచ్చితంగా ఉంటుందన్నారు. అంతేకాదు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మరుగున పడొద్దని కాకా ఆలోచించారన్నారు. సోనియాగాంధీ, ప్రణబ్ ముఖర్జీని ఒప్పించి టీఆర్ఎస్‌తో పొత్తు కుదిర్చారన్నారు. టీఆర్ఎస్‌కు 42 ఎమ్మెల్యే, 5 ఎంపీ సీట్లు ఇప్పించడానికి ప్రధాన కారణం కాకా నే అని అన్నారు. కాకా వల్లనే ఆనాడు బీఆర్ఎస్(టీఆర్ఎస్) బలపడిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అసూయతో కాకాను వదిలేశారని సీఎం విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే సూచనతో వివేక్ వెంకటస్వామిని తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చానని రేవంత్ రెడ్డి చెప్పారు. వెంకటస్వామి సూచన మేరకే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టారని.. తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్మించిన కాళేవ్వరం ప్రాజెక్టు మన కళ్లముందే కట్టడం, కూలిపోవడం కూడా జరిగిందని సీఎం విమర్శించారు.

# మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లోనే ఉంది..

-మొదటిపేజీ తరువాయి

కానీ రెండు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ కోసం లక్షా 50 వేల కోట్లు ఖర్చు పెడుతా అంటుండు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు, రుణమాఫీకి పైసల్లేవట. కానీ లక్షా 50 వేల కోట్లు మూసీలో పోస్తాడట. ఎందుకో తెలుసా..? రైతుబంధు, పెన్షన్లు, తులం బంగారం ఇస్తే మీరు కమిషన్ ఇవ్వరు. కానీ అదే మూసీలో 30 వేల కోట్లు దొబ్బి ఢిల్లీకి మూటలు పంపాలి. అందుకు మూసీ పథకం పెట్టిండు. కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు, పాలమూరు 90 శాతం కట్టిండు. నీళ్లు ఇచ్చేందుకు కట్టిండు. మరి మూసీతో ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తావు? సమాధనం ఉందా..? అంటే లేదు. కమిషన్లు దొబ్బేందుకు ప్లాన్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఆయనకు కమిషన్ల పిచ్చి పట్టింది. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తే పైసలు రావు.. కాబట్టి మూసీ పేరు మీద బ్యూటిఫికేషన్ కాకుండా లూటిఫికేషన్ చేస్తే కాంగ్రెసోళ్లకు డబ్బులు పంపి.. కుర్చీని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి యత్నిస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో 14 వేల ఎకరాలు ఫార్మా సిటీకి సేకరించాం. ఇదే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోదండ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రేవంత్ రెడ్డి ఊరురు తిరిగి చెప్పిండ్రు.. బస్సు యాత్రలు పెట్టి చెప్పిండ్రు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు చేసి తిరిగి రైతులకు భూములు ఇస్తామన్నారు. కానీ మాట మార్చారు. ఫార్మా సిటీ పేరు మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టిండు. ఇంకోటి ఫ్యూచర్ సిటీ అట. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గంలో కమిషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నాడు.. ముఖ్యమంత్రిలా పని చేయడం లేదు.. మాట్లాడితే మూసీ, హైడ్రా



అంటున్నాడు. చేయాల్సింది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ గబ్బంతా ముఖ్యమంత్రి, మంత్రుల నోట్లనే ఉంది. వాళ్ల నెత్తుల నిండా గబ్బు ఉన్నదని కేటీఆర్ విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా పరువు నష్టం దావా వేస్తా.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

దిక్కుమాలిన మాటలు, రోతపుట్టించే మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆయన మంత్రివర్గాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దిక్కుమాలిన నోటలు, రోత పుట్టించే మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని విడిచిపెట్టం. నీ గబ్బు మాటలకు నీ మంత్రుల చెడ్డ మాటలకు సమాధానం చెబుతాం.ఇక నుంచి వదిలిపెట్టం. నాపై ఆరోపణలు చేసిన మంత్రిపై ఆల్రెడీ పరువు నష్టం దావా వేశాను. ముఖ్యమంత్రి మీద కూడా తొందర్లనే వేస్తా.. అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిగారిని విడిపెట్టను.. క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టను. అటు క్రిమినల్, ఇటు సివిల్ డిఫమేషన్ రెండు సూట్లు వేస్తాను.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు. తప్పే చేయనప్పుడు ఎవని అయ్యకు కూడా భయపడం. ఏం చేసుకుంటవో చేస్కో అని మోదీకే చెప్పినం. ఈ చిట్టి నాయుడు ఎంత మనకు.. అడ్డిమారి గుడ్డి దెబ్బలో సీఎం అయిండు. ఇక ఆగుతలేడు. పెద్దోని అయిపోయానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు అని కేటీఆర్ మండిపడ్డారు.

సబితక్క ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయట. మరి అవి ఎక్కడున్నాయో చెబితే మేమే కూలగొడుతాం. సబితక్క బిడ్డకు కూడా ఉందట. అది కూడా చూపిస్తే కూలగొడుతాం. మాట్లాడితే కూలగొడుతా అంటున్నావ్.. అది నీ ఇష్టం. రేవంత్ రెడ్డి నీ కళ్లు చల్లబడుతాయి అనుకుంటే.. మావి కూలగొట్టి అక్కడికి ఆపేయ్. పేదవాళ్లవి మాత్రం కూలగొట్టకు.. వారి ఇండ్లను ముట్టుకోవడం బంద్ చేయ్. ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక దిక్కేమో రైతు గోస.. హైదరాబాద్ పోతే మూసీ బాధితుల రోదన. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏండ్ల నుంచి ఇల్లు కట్టుకుంటే ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నాడు రేవంత్ రెడ్డి. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్లు చేసే.. ఇన్ని రోజులు పైసలు దొబ్బితింటివి. ఇప్పుడేమో కబ్జాకోరులు అని మాట్లాడుతున్నావు. నీకు చిత్తశుద్ధి ఉంటే.. కొడంగల్‌లోని రెడ్డి కుంటలో నీ సొంత ఇల్లు ఉంది.. దమ్ముంటే దాన్ని కూలగొట్టి.. పేదోళ్ల వద్దకు రా అని సవాల్ చేస్తున్నా. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మీ అన్న తిరుపతి రెడ్డి ఇల్లు కూలగొట్టు. అప్పటికీ కడుపు మంట చల్లారకంటే మావి కూలగొట్టు.. కానీ పేదల ఇండ్ల వద్దకు రావొద్దని కేటీఆర్ చెప్పారు. నీకు పైసలు, కమిషన్లు కావాలి. రాహుల్ గాంధీకి పంపాలి.. కుర్చీ కాపాడుకోవాలి. నీ బాధ అర్థమవుతుంది. నీకు అంత పైసల పిచ్చి ఉంటే.. నాలుగు కోట్ల మందిమి చందాలు వేసుకునే నీ ముఖాన కొడుతాం. కానీ పేదల ఇండ్లు కూలగొట్టకు.. చందా పైసలను తీసుకెళ్లి ఢిల్లీకి కప్పం కట్టి.. ముఖ్యమంత్రి పదవి కాపాడుకో అని కేటీఆర్ సూచించారు.

# నాలుగు కార్పొరేషన్లుగా హైదరాబాద్

**హైదరాబాద్** : హైదరాబాద్ నగర జనాభా కోటిన్నరకు చేరుతోంది. ఇప్పటికే ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్నజనాభా మొత్తాన్ని పరగిణనలోకి తీసుకుంటే.. కోటిన్నర వరకూ ఉంటారు. ప్రభుత్వం ఇప్పుడు ఔటర్ మొత్తాన్ని గ్రేటర్ పరిదిలోకి తేవాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఇప్పటికే గ్రామాలుగా ఉన్న వాటిని సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. ఇప్పుడు ఆ మున్సిపాలిటీలను కూడా కార్పొరేషన్లుగా మార్చే ప్రణాళికలో ఉన్నారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో 30 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి. వీటన్నింటినీ కలిపి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ కార్పొరేషన్‌గా చేయాలని ప్రభుత్వం మొదట ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. అయితే అది పరిపాలనా పరంగా సరైన నిర్ణయం అనిపించు కోదన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే అదే సమయంలో ఇలా లెక్కకు మిక్కిలి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఉంచడం కన్నా.. నాలుగు భాగాలు చేసి, ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ నగరాలుగా నాలుగు కార్పొరేషన్లుగా మారిస్తే మంచిదన్న ఆలోచనకు వచ్చారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటినీ కలిపి ఒకే కార్పొరేషన్‌గా చేయడమా? లేక నాలుగు యూనిట్లుగా నాలుగు కార్పొరేషన్లు చేయడమా? అన్న అంశంపై మేథోమథనం చేశారు. చివరికి నాలుగు కార్పొరేషన్లు బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయాన్ని మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు.పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత స్పెషలాఫీసర్ల పాలన తెచ్చారు రేవంత్ రెడ్డి. కానీ మున్సిపల్ కార్యవర్గాల పదవీ కాలం పూర్తి కాలేదు. ఇప్పుడున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీ కాలాలు మరో ఏడాది పైనే ఉన్నాయి. అందుకే ఆ పదవీ కాలంపూర్తయిన వెంటనే వాటికి స్పెషలాఫీసర్లను నియమించడం, అన్నింటి పదవీకాలం ముగిసిన తర్వాత



విలీన ప్రక్రియను ప్రారంభించాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఇప్పటికే సంకేతాలు వెళ్లాయి. న్యాయపరమైన ఇబ్బందులేవీ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా సూచించారు. నగరం చుట్టుపక్కన .. ఔటర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు కార్పొరేషన్లను తెలంగాణ ఏర్పడిన తర్వాతనే ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడ్డ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు నిధుల పంపిణీలో అసమానతలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. కొన్ని డివిజన్లలో లక్ష మందికిపైగా జనాభా ఉండగా.. కొన్నింటిలో 30 వేల మంది మాత్రమే ఉన్నారు. హెచ్ఎండీఏ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట, బడంగ్ పేట్, మీర్ పేట్ కార్పొరేషన్లు ఉన్నాయి. పేరుకే కార్పొరేషన్లు కానీ మున్సిపాలిటీ స్థాయిలో కూడా పనులు చేపట్టలేకపోతున్నారు. గ్రేటర్ సిటీ మొత్తాన్ని నాలుగు కార్పొరేషన్లుగా చేస్తే మౌలిక వసతుల కల్పనకు కేటాయించే నిధులు, గ్రాంట్లను ఒకే తీరుగా కేటాయించే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు. సిటీ విస్తరణకు అనుగుణంగా శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వసతుల కల్పనకు కూడా ఈ నిర్ణయం ఉయోగపడుతోందని అనుకుంటున్నారు. గ్రేటర్ పరిధిలో పెద్దగా బలం లేని కాంగ్రెస్ పార్టీకి ఈ నిర్ణయం రాజకీయంగా కూడా లాభం చేస్తుందని నమ్ముతున్నారు.

# బాలా త్రిపుర సుందరి దేవికి ప్రత్యేక పూజలు



జిన్నారం మండల కేంద్రంలోనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు శుక్రవారం రాత్రి అమ్మవారు భక్తులకు బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి బాబూలాల్ కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పులిహోర, పంచామృతం, పూరి, వడ, పాయసం వంటి ఐదు నైవేద్యాలను సమర్పించారు. గత 18 సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు పాల్గొంటున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిన్నారం గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది. కార్యక్రమంలో స్థానిక నాయకుల ఉత్సవ నిర్వాహకులు, మహిళలు, చిన్నారులు భక్తులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే



నిజాంసాగర్, అక్టోబర్ 05 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలోని అచ్చంపేట అతిథి గృహంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నిజాంసాగర్ మరియు మొహమ్మద్ నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో శనివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి నిజాంసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అడ్వకేట్ రామిరెడ్డి గుర్రపు వెంకన్న గుర్రపు శ్రీనివాస్ చీకోటి మనోజ్ కుమార్ వెలగనూరు ప్రతాప్ రెడ్డి పండరి తదితరులు పాల్గొన్నారు.

# ఏడు పథకాలకు ఒకటే కార్డు




-మొదటిపేజీ తరువాయి

సభ్యుల వివరాలు ఉంటాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క యునిక్ నెంబర్ ఉంటుంది. అన్నీ కలిపి చూపించేలా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ఫ్యామిలీకి వస్తున్న పథకాలు, ఏ పథకానికి అర్హులో, రేషన్ కార్డు ఉందా లేదా అనే వివరాలు ఇట్టే తెలిసిపోతాయి. కార్డు రూపకల్పనతోపాటు, లోటు పాట్లు తెలుసుకునేందుకు తెలంగాణ అధికారులు వివిధ రాష్ట్రాల్లో పర్యటించారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ నేతృత్వంలో అధికారుల బృందం ఈ పరిశీలన చేసింది. హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటకలో ఈ టీం పర్యటించింది. అక్కడ అమలులో ఉన్న డిజిటల్ కార్డు విధానాన్ని గమనించింది. లోటుపాట్లు తెలుసుకుంది. ఇక్కడ అమలు చేయాల్సిన విధానం గురించి అంచనాకు వచ్చింది. దీనిపై సీఎంకు ఓ నివేదిక కూడా సమర్పించింది. వన్ ఫ్యామిలీ వన్ డిజిటల్ కార్డు విధానంపై గత పది పదిహేను రోజులుగా సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారు. కార్డు రూపకల్పనపై కసరత్తు చేస్తున్నారు. కార్డు ఎలా ఉండాలి. ఏ ఏ అంశాలు కార్డులో ఉంచాలి. సర్వే చేపట్టే విధానం ఇలా అన్నింటిపై అధికారులతో దఫదఫాలుగా చర్చలు జరిపారు. మొత్తానికి కార్డు రూపకల్పన ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. రేషన్ కార్డు, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను ప్రస్తుతానికి తొలి దశలో డిజిటలైజేషన్ చేయాలని చూస్తున్నారు. డిజిటల్ కార్డుల్లో రేషన్ కార్డుల దారుల వివరాలు, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారుల వివరాలు, పొందుపరుస్తారు. తర్వాత ఆరోగ్య శ్రీ, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధిదారుల పేర్లు చేరుస్తారు. అనంతరం పింఛన్ దారుల వివరాలు పొందుపరుస్తారు. ఇలా ఒక్కొక్క దశలో ఒక్కో పథకం లబ్ధిదారులు చేరుస్తూ వెళ్తారు. ఒకేసారి అందరి వివరాలు చేర్చడం ఇబ్బంది అవుతుందని అధికారులు భావిస్తున్నారు. దీని వల్ల తప్పులు జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. అందుకే విడతల వారీగా వివరాలు నమోదు చేస్తే సమస్య ఉండదని చిన్న చిన్న మార్పులు ఉంటే చేసుకోవచ్చని అంటున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవాల్సి ఉన్నా, పథకాల లబ్ధిదారులు చేరినా వారి పేర్లు తర్వాత చేర్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్డులు లబ్ధిదారుల చేతికి వస్తే పదే పదే ఆధార్, ఇతర ధ్రువపత్రాలు అధికారులకు ఇవ్వాల్సిన పనిలేదు. అవసరమైనప్పుడు ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ఫ్యామిలీ వివరాలు పూర్తిగా తెలిసిపోతాయి. దీని వల్ల వాళ్లకు ఇవ్వాల్సిన పథకాలు, అర్హత వివరాలు అన్నీ అందులో డిస్ప్లే అవుతాయి. ఇప్పుడు ఉచిత బస్ అమలు అవుతున్నందున ఆధార్, ఇతర కార్డులతో పని లేకుండా ఈ డిజిటల్ కార్డు చూపిస్తే సరిపోతుంది. దాన్ని స్కాన్ చేసిన తర్వాత వాళ్లు అర్హులా కాదా అనేది తేలిపోతుంది. ఈ డిజిటల్ కార్డుకు సంబంధించి కుటుంబాల వివరాలు నమోదు చేసే పైలెట్ ప్రాజెక్టు మూడో తేదీ నుంచి కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని సికింద్రాబాద్‌లో ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఒక వార్డులో అధికారులు తిరుగుతున్నారు. ప్రజలతో మాట్లాడి వారి ఫ్యామిలీ వివరాలు సేకరిస్తున్నారు. ఆ పైలెట్ ప్రాజెక్టు ఏడో తేదీతో గడువు ముగియనుంది. అనంతరం పూర్తిస్థాయి సర్వే ఎప్పటి నుంచి వంటి వివరాలు అధికారులు తెలియజేయనున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

## రాయల్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు...



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో నాలుగో రోజు బతుకమ్మను జరుపుకున్నారు చందమామ, వలలో, ఉయ్యాలో, అనే పాటలతో చప్పట్లని తాళాలతో బతుకమ్మను ఆడి పాడారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి అలరించారు. ఈ కార్యక్రమంలో అందమైన బతుకమ్మను పేర్చిన వారికి యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ప్రకృతి అంతా పచ్చదనంతో కూడుకున్న సమయంలో ఆ ప్రకృతిలో మనం మమేకం కావాలని ఈ బతుకమ్మ సంబరాలు ఉద్దేశమని విద్యార్థులకు తెలిసేలా సాంప్రదాయ వేషాధారణతో వేడుకను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మలను వీడ్కోలు పలికిన విద్యార్థులు తాము తెచ్చుకున్న సద్దుల్ని ఒకరినొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సి. హెచ్ గోవిందరెడ్డి, ఎన్. వెంకట్ రెడ్డి, జి.రమేష్ బాబు ,కే .రామకృష్ణ, ఎన్.జై శంకర్ గౌడ్, మరియు ప్రిన్సిపాల్ మేనకాపాటిల్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఉత్తమ టీచర్లకు సంగారెడ్డి ఎమ్మెల్యే సన్మానం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం పోతిరెడ్డిపల్లిలోని వీఎన్ఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికైన వారిని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై నా ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తును ఉపాధ్యాయులే పై స్థాయికి తీసుకపోవాలని ఆయన తెలిపారు. చిన్నపిల్లల నుంచి పెద్ద స్థాయి చదువుల వరకు ఉపాధ్యాయులే వారికి రక్షణాన్ని ఎమ్మెల్యే చింతల ప్రభాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రులు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ: పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సపాన దేవ్, ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరులో అనాధ శవానికి అంత్యక్రియలు..ఎండీఆర్ ఫౌండేషన్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ: పటాన్చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి ఎండీఆర్ ఫౌండేషన్ ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా, అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, ఎండీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించారు.

## భారతి నగర్ డివిజన్ ఎంఐజిలో దేవీ శరన్నవరాత్రులు

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ: పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రాపురం భారతి నగర్ డివిజన్ ఎంఐజిలో దసరా దేవీశరన్నవరాత్రులు సందర్భంగా జరుగుతున్న దుర్గ మాత ప్రత్యేక పూజలలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ శనివారం పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పట్టణ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



రామచంద్రపురం,వాస్తవ తెలంగాణ: రామచంద్రపురం డివిజన్ మయూరి నగర్ లో గీత భూపాల్ రెడ్డి జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో శనివారం రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలలో హాజరై, కాలేజీ స్టూడెంట్స్ తో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, స్థానిక కాలనీ నాయకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐల్లో ఖాళీల సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం



పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ: ప్రభుత్వ ఐటిఐ లో ఖాళీల సీట్ల కోసం విద్యార్థులు ఈనెల 9వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ రాజేశ్వరరావు శనివారం తెలిపారు. విద్యార్థులు తమ దరఖాస్తులు %ఞఞ.ఊఱ్‌ వశ్రీఖఅస్త్రుఋ. స్త్రశీఇ. ఱఅ% సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు పత్రాలతో కళాశాలలోకి వెళ్లి ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

## వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు



జిన్నారం,వాస్తవ తెలంగాణ: జిన్నారం మండలం మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని కంకర క్రషర్ వాహనాలతో ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడడంతో మాదారం గ్రామస్తులతో పాటు జానకంపేట, వడక్ పల్లి గ్రామస్తులు శనివారం ఆందోళనకు దిగారు. భారీ లోడుతో తిరుగుతున్న టిప్పర్ లను అడ్డుకున్నారు. కంకర క్రషర్ నుంచి ఆర్ అండ్ బి రోడ్డుకు వాహనాలు రాకుండా రోడ్డును తవ్వారు. ఆర్టీవో అధికారికి ఫిర్యాదు చేయడంతో అధిక లోడుతో వెళ్తున్న వాహనాలను సీజ్ చేశారు.

## ఫ్యామిలీ డిజిటల్ సర్వే పరిశీలించిన సీఎంఓ స్పెషల్ సెక్రటరీ

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ లో ఫ్యామిలీ డిజిటల్ సర్వేని సీఎంవో స్పెషల్ సెక్రటరీ సంగీత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సర్వే తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కృషి

విదేశాంగ మంత్రి జై శంకర్ శుక్రవారం శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకెతో సమావేశమయ్యారు. భారత్, శ్రీలంక దేశాల మధ్య ప్రస్తుతమున్న సహకారాన్ని పెంచుకుని, సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. శ్రీలంక ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి భారత్ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఒక రోజు పర్యటన నిమిత్తం జై శంకర్ శుక్రవారం ఉదయం కొలంబో చేరుకున్నారు. శ్రీలంక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దిసనాయకెకు అభినందనలు తెలియచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరు దేశాల ప్రజలు, ఈ ప్రాంత ప్రయోజనాల కోసం సహకారాన్ని పెంచుకునేందుకు గల అవకాశాలపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోగా శ్రీలంకలో పర్యటించిన తొలి విదేశీ నేత జైశంకర్. తొలుత విమానాశ్రయంలో శ్రీలంక విదేశాంగ కార్యదర్శి అరుణి విజెవర్ధనె, శ్రీలంకలో భారత హై కమిషనర్ సంతోష్ ఝూలు ఆయనకు స్వాగతం పలికారు. అంతకుముందు శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరాత్‌తో జై శంకర్ భేటీ అయ్యారు. ఆయన విస్తృతాంశాలపై చర్చలు జరిపినట్లు తెలియచేశారు. ఇరు దేశాల భాగస్వామ్యంలోని వివిధ అంశాలను సమీక్షించామన్నారు. పొరుగువారికి ప్రాధాన్యతనివ్వాలనే తమ విధానంతో, సాగర్ దృక్పథం మార్గనిర్దేశనంతో సంబంధాలను ముందుకు తీసుకెళతామన్నారు.



## గాజా, లెబనాన్‌లలో రక్తపాతాన్ని ఆపండి

గాజా, లెబనాన్‌లలో రక్త పాతాన్ని ఆపాలని ఇజ్రాయిలీ కమ్యూనిస్టు పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాలకు పైగా లెబనీస్ హిజ్బుల్లా ఉద్యమానికి నాయకత్వం వహించిన హసన్ నస్రల్లా హత్యతో హిజ్బుల్లాల పని అయిపోయిందని ఎవరైనా అనుకుంటే అదొక భ్రమ. 32 సంవత్సరాల క్రితం ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు అబ్బాస్ ముసావిని చంపినప్పుడు ఇజ్రాయిల్ మీడియా హిజ్బుల్లా శకం ముగిసిందని వ్యాఖ్యానాలు చేసింది. కానీ, వాస్తవమేమిటి? హిజ్బుల్లాలు కానీ, హమాస్ కానీ కొనసాగడమే కాదు, మరింత బలపడ్డాయి. అలాగే పాలస్తీనా సీనియర్ నాయకులను గత కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయిల్ ప్రభుత్వాలు హత్య గావిస్తూ వస్తున్నాయి. అంతమాత్రం చేత పాలస్తీనా ఉద్యమం ఆగిపోయిందా? అని వారు ప్రశ్నించారు. రాజకీయంగా సమస్యను పరిష్కరించుకోవాలే తప్ప మిలిటరీతో పరిష్కరిస్తామనుకోవడం అవివేకం. లెబనాన్‌పై దాడులు తీవ్రతరం చేశాక ఇజ్రాయిల్ ఉత్తర, మధ్య ప్రాంత వాసులకు శాంతి లేదు. భద్రత లేదు. ఎప్పుడు ఎటువైపు నుంచి రాకెట్లు దాడి చేస్తాయోనని చాలా మంది ఇళ్లు వీడి వెళ్లిపోయారు. వారు తిరిగి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. కన్నుకు కన్ను , పన్నుకు పన్ను అనే విధానం అంధకారానికి దారి తీస్తుంది. లెబనాన్‌పై గత పది రోజులుగా సాగుతున్న దాడుల్లో వెయ్యి మందికిపైగా అమాయక ప్రజలు చనిపోయారని ఇజ్రాయిల్ కమ్యూనిస్టు పార్టీ నేత ఐడా టోమా సులేమాన్ అన్నారు.

## బుర్కినాపాసోలో దారుణం.. గంటలోనే 600 మంది హత్య



పశ్చిమ ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసోలో ఉగ్రవాదులు దారుణానికి ఒడిగట్టారు. బర్సాలోగో పట్టణంలో ఉగ్రవాదులు సామాన్యులపై తెగబడ్డారు. గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని కాల్చి చంపారు. కాగా.. ఆగస్టులో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆగస్టు 24న బర్సాలోగో పట్టణంపై బైక్‌లపై దూసుకొచ్చిన ఉగ్రవాదులు కన్పించినవారిని కాల్చేశారు. మృతుల్లో అత్యధికులు మహిళలు, చిన్నారులే ఉన్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ (జేఎన్ఐఎం) మిలిటెంట్లు ఈ దారుణానికి పాల్పడ్డారు. బుర్కినా ఫాసోలో మిలిటెంట్లు తరచూ దాడులకు పాల్పడుతూ ఉంటారు. అయితే, ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల చుట్టూ లోతైన కందకాలు తవ్వుకోవాలని అక్కడి మిలిటరీ ఆదేశించింది. కాగా.. ఆగస్టు 24న బర్సాలోగోలో ప్రజలు తవ్వకాలు జరుపుతుండగా ఉగ్రవాదులు వారిని సైనికులుగా భావించి దాడికి పాల్పడ్డారు. కాల్పులు జరుగుతుండగా.. ప్రాణభయంతో ప్రజలు పరుగులు పెట్టారు. అయినప్పటికీ.. వెంటాడి మరి కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. కానీ, దాదాపు 600 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రస్తుత గణాంకాలు చెబుతున్నాయి. దాదాపు మూడు రోజుల పాటు మృతదేహాలు సేకరించేందుకు సమయం పట్టిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ ఘటన తర్వాత బుర్కినాపాసో వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. కానీ, వారిని సైన్యం అణచివేసినట్లు తెలుస్తోంది. ఇకపోతే, రెండుసార్లు సైన్యం తిరుగుబాటు చేసిన తర్వాత 2022లో పాలన మిలిటరీ జుంటా చేతుల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి.

ప్రజలు మిలిటెంట్లకు సహకరిస్తున్నారని ఆరోపిస్తూ రెండు గ్రామాల్లోని దాదాపు 200 మందికి పైగా పౌరులను గతంలో సైన్యమే కాల్చి చంపింది.



# భారత్‌లో మరో 4 ఆపిల్ రిటైల్ స్టోర్లు

ఆపిల్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచ దిగ్గజ సంస్థ భారత్‌లో తన సేవలను విస్తరించేందుకు యోచిస్తోంది. ఇందులో భాగంగా భారతదేశంలో మరో నాలుగు కొత్త రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని ఆపిల్ యోచిస్తోందని తెలుస్తోంది. బెంగుళూరు, పూణె, ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబైలో నాలుగు కొత్త రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని ఆపిల్ ఆలోచన చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. అందుకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచేలా కంపెనీ ఏర్పాట్లు చేస్తోంది. దేశీయంగా ఆపిల్ ఉత్పత్తుల తయారీ కోసం ఫాక్స్‌కాన్, టాటా వంటి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంది. సెప్టెంబర్ 20న ఆపిల్ ఐఫోన్ 16 సిరీస్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశంలోని ముంబై, ఢిల్లీ స్టోర్‌ల్లో భారీగా వినియోగదారుల రద్దీ పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకుని కంపెనీ రెవెన్యూ పెంచుకోవాలని ఆశిస్తుంది. దేశంలో కొత్తగా బెంగళూరు, పుణె, ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబైలో రిటైల్ స్టోర్‌లు ప్రారంభించాలని యోచిస్తోంది. దీంతోపాటు 'మేడ్ ఇన్ ఇండియా'లో భాగంగా ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్‌ను స్థానికంగా తయారు చేయాలనే ప్రతిపాదనలున్నట్లు కంపెనీ అధికారులు పేర్కొన్నారు. ఐఫోన్లను తయారు చేయడానికి ఆపిల్ ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, టాటా ఎలక్ట్రానిక్స్‌తో భాగస్వామ్యం కలిగి ఉందని నివేదిక వెల్లడించింది. ఐఫోన్ 16, 16 ప్లస్, ఐఫోన్ ప్రో మాక్స్ మోడల్‌లకు ఫాక్స్‌కాన్ బాధ్యత వహిస్తుండగా, పెగాట్రాన్ ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్రోలను నిర్వహిస్తోంది. టాటా ఎలక్ట్రానిక్స్ ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్ మోడల్‌లను కూడా తయారు చేయనుంది. ఈ ఐఫోన్లు భారత మార్కెట్లోనే కాకుండా ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయనుంది.

# బాయ్‌కాట్ స్విగ్గీ..!

## హోటల్స్ అసోసియేషన్ నిర్ణయం

ఇప్పుడు అంతా ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్‌పై ఆధారపడుతున్నారు.. నచ్చిన రెస్టారెంట్ నుంచి.. మెచ్చిన ఫుడ్ అలా ఆర్డర్ చేసి.. ఇలా నిమిషాల్లో అందుకుంటున్నారు.. అయితే, దీని వెనుక పెద్ద ప్రాసెసే ఉంటుంది.. ఇప్పుడు హోటల్స్ అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది.. స్విగ్గీని బాయ్ కాట్ చేయాలని హోటల్స్ యాజమాన్యం నిర్ణయించింది..

విజయవాడలో సమావేశమైన హోటల్స్ యాజమాన్యాలు.. స్విగ్గీ వ్యవహారంపై చర్చించారు.. అయితే, నగదు చెల్లింపులు చేయకుండా ఇబ్బందులు పెడుతున్న వైనంపై హోటల్స్, రెస్టారెంట్ల నిర్వాహకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్‌వీ స్వామి, కమిటీ కన్వీనర్ రమణారావు మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని హోటల్స్, రెస్టారెంట్లలో స్విగ్గీకి అమ్మకాలు నిలివేశామని ప్రకటించారు.. రాష్ట్రంలోని అన్ని హోటల్స్ లో స్విగ్గీని బాయ్ కాట్ చేస్తున్నాం అంటూ స్పష్టం చేశారు.. ఇక, స్విగ్గీ, జొమాటో వల్ల హోటల్స్,




రెస్టారెంట్లకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసింది హోటల్స్ అసోసియేషన్.. ఆగష్టు 12, 27, సెప్టెంబర్ 27న మూడు దఫాలుగా స్విగ్గీ, జొమాటో ప్రతినిధులతో చర్చించాం.. తమ అభ్యంతరాలను జొమాటో కొంతవరకు అంగీకరించింది.. కానీ, స్విగ్గీ కాలయాపన చేస్తూ వస్తుందని మండిపడ్డారు.. దీంతో, అత్యవసరంగా పూర్వ జిల్లాల హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించాం.. వివిధ రకాల నిబంధనలతో రెస్టారెంట్లకు చెల్లించాల్సిన మొత్తాలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారనే విషయంపై చర్చించామన్నారు.. ఇక, తప్పనిసరి పరిస్థితుల్లో ఈనెల 14వ తేదీ నుంచి స్విగ్గీని బాయ్ కాట్ చేస్తున్నాం అని ప్రకటించారు.. అయితే, స్విగ్గీ, జొమాటోకు సహకరించేందుకు మేం సిద్ధంగానే ఉన్నాం.. కానీ, నియమ నిబంధనల్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.. క్రేజీ ప్యాకేజీల పేరుతో తయారైన ఆహారం కంటే తక్కువ ధరకు విక్రయాలతో మేం నష్టపోతున్నాం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్‌వీ స్వామి, కమిటీ కన్వీనర్ రమణారావు.

# రాత్రికి రాత్రే తలకిందులైన ప్రపంచ ధనవంతుల జాబితా..

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా గురువారం ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు పతనమయ్యాయి. దీంతో సంపన్నుల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టాప్ 20లో ముగ్గురు ధనవంతుల నికర విలువ పెరిగింది. ఇందులో ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా ప్లాట్‌ఫామ్ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ , డెల్ కార్పొరేషన్‌కు చెందిన మైఖేల్ డెల్ ఉన్నారు. ఈ వృద్ధితో జుకర్‌బర్గ్ ప్రపంచ సంపన్నుల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నారు. ఆసియాలోనే అతిపెద్ద సంపన్నులు ముఖేష్ అంబానీ , గౌతమ్ అదానీలు భారీ నష్టాన్ని చవిచూశారు. గురువారం నాడు జుకర్‌బర్గ్ నికర విలువ 3.43 బిలియన్ డాలర్లు పెరిగింది. ఆయన 206 బిలియన్ డాలర్లతో ప్రపంచ సంపన్నుల జాబితాలో రెండవ స్థానానికి చేరుకున్నారు. ఈ సంవత్సరం ఆయన నికర విలువ అత్యధికంగా $78.1 బిలియన్లు పెరిగింది. 256 బిలియన్ డాలర్ల సంపదతో ఎలాన్ మస్క్ నంబర్ వన్ స్థానంలో ఉన్నారు. జెఫ్ బెజోస్ 205 బిలియన్ డాలర్ల సంపదతో మూడో స్థానానికి దిగజారగా, ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ 193 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 14వ స్థానానికి పడిపోయారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు గురువారం పతనమయ్యాయి. దీని కారణంగా అంబానీ నికర విలువ 4.29 బిలియన్ డాలర్లు క్షీణించింది. ఇప్పుడు ఆయన నికర విలువ 107 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది నికర విలువ 10.5 బిలియన్ డాలర్లు తగ్గింది. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ నికర విలువ 2.93 బిలియన్ డాలర్లు తగ్గి 100 బిలియన్ డాలర్లతో 17వ స్థానానికి



పడిపోయింది. ఈ ఏడాది ఆయన నికర విలువ 16.1 బిలియన్ డాలర్లు పెరిగింది.

# రూ.5.99 లక్షలకే కొత్త ఎస్‌యూవీ కార్..!




సుదీర్ఘ నిరీక్షణ తర్వాత, జపనీస్ కార్ల తయారీదారు నిస్సాన్ ఎట్టకేలకు అధికారికంగా దాని అత్యంత సరసమైన కాంపాక్ట్ ఎస్‌యూవీ నిస్సాన్ మాగ్నైట్‌ను అమ్మకానికి విడుదల చేసింది. కంపెనీ కొత్త మాగ్నైట్‌లో చాలా పెద్ద మార్పులను చేసింది. ఇది మునుపటి మోడల్ కంటే మెరుగ్గా ఉంది. గతంలో కంటే మెరుగైన భద్రత, కనెక్టివిటీ ఫీచర్లతో ఈ కారును ప్రవేశపెట్టినట్లు కంపెనీ పేర్కొంది.

ఆకర్షణీయమైన లుక్స్, శక్తివంతమైన ఇంజన్‌తో కూడిన ఈ ఎస్‌యూవీ ప్రారంభ ధర రూ. 5.99 లక్షలు (ఎక్స్–షోరూమ్)గా నిర్ణయించబడింది. ఇప్పటి వరకు 1.5 లక్షల యూనిట్లకు పైగా నిస్సాన్ మాగ్నైట్ విక్రయించినట్లు నిస్సాన్ ఇండియా తెలిపింది. ఇప్పుడు దాని ఫేస్‌లిఫ్ట్ మోడల్ మరింత మెరుగైన అవతార్‌లో ప్రదర్శించబడుతోంది. కొత్త నిస్సాన్ మాగ్నైట్ లుక్, డిజైన్ చాలా వరకు మునుపటి మాదిరిగానే ఉన్నాయి. అయితే.. కంపెనీ ఇందులో కొన్ని కాస్మెటిక్ అప్‌డేట్‌లను అందించింది. ఇది మునుపటి మోడల్‌తో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. దీని ఫ్రంట్ గ్రిల్‌లో క్రోమ్ చాలా ఎక్కువగా ఉంది. దీనికి షట్కోణ ఆకారం ఇవ్వబడింది. ఇది కాకుండా.. కొత్తగా డిజైన్ చేయబడిన హెడ్‌లైట్, ఎల్–ఆకారంలో ఉన్న ఎల్‌ఈడీ పగటిపూట రన్నింగ్ లైట్లు దాని ముందు భాగంలో తాజా రూపాన్ని అందించాయి. సైడ్ ప్రొఫైల్‌లో కొత్త డిజైన్ అల్లాయ్ వీల్స్ అందించబడ్డాయి. పవర్, మైలేజ్: ఈ కారులో, కంపెనీ 1.0 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్‌ను ఉపయోగించింది. ఇది 74kw శక్తిని, 95Nm టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీ యొక్క మ్యాన్యువల్ ట్రాన్స్‌మిషన్ 20 కిమీ/లీటర్ మైలేజీని ఇస్తుందని.. ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ 17.4 కిమీ/లీటర్ మైలేజీని ఇస్తుందని కంపెనీ పేర్కొంది. దీని ఇంజన్ బెహర్ క్రాంక్ షాఫ్ట్, మిర్రర్ బోర్ సిలిండర్ కోటింగ్‌తో కూడిన ఎలక్ట్రిక్ టర్బో యాక్యుయేటర్లతో అమర్చబడి ఉంటుంది.

# ఇక నుంచి గ్రామాల్లోనూ ఓలా ఇ-స్కూటర్..

దేశంలో ఈ–వాహనాలు, ముఖ్యంగా ఈ–స్కూటర్ల పోరు మార్కెట్‌లో చాలా తీవ్రంగా మారింది. చాలా కంపెనీలు మార్కెట్లో ఉన్నాయి. పండుగల సీజన్‌లో విక్రయాలు పెంచుకునేందుకు రకరకాల వ్యూహాలు పన్నుతున్నారు. అందుకే దేశంలోని అతిపెద్ద ప్యూర్–ప్లే ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన నెట్‌వర్క్ భాగస్వాముల సంఖ్యను పెంచుకోవాలని కొత్త ప్లాన్ వేసింది. కంపెనీ తమ విక్రయదారులను డీలర్లుగా కాకుండా నెట్‌వర్క్ భాగస్వాములుగా పిలుస్తుండటం గమనార్హం.

కంపెనీ ప్రకారం.. నెట్‌వర్క్ పార్టనర్స్ ప్రోగ్రామ్ యొక్క లక్ష్యం ఈవీ విప్లవాన్ని టైర్ 2 మరియు టైర్ 3 నగరాలకు విస్తరించడం. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఈవీల ప్రవేశం తగ్గింది. ఈ కార్యక్రమం కింద, కంపెనీ భారతదేశంలో తన




విక్రయాల పాదముద్రను పెంచుకోవడానికి 625 మంది భాగస్వాములను చేర్చుకుంది. ఈ ఏడాది పండుగలకు ముందే భాగస్వామ్యుల సంఖ్యను 1000కు పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇది కాకుండా.. 2025 చివరి నాటికి కంపెనీ తన సేల్స్, సర్వీస్ నెట్‌వర్క్‌కు 10,000 మంది భాగస్వాములను చేర్చుకోవాలని యోచిస్తోంది. ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం కంపెనీ యాజమాన్యంలో దాదాపు 800 స్టోర్లను కలిగి ఉంది. కంపెనీ నడుపుతున్న 'నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్'తో.. అమ్మకాలు మరియు సర్వీస్ టచ్ పాయింట్ల సంఖ్య దాదాపు 1800 వరకు పెరుగుతుంది. గత సెప్టెంబర్‌లో కంపెనీకి చెందిన స్కూటర్ల విక్రయాలు తగ్గుముఖం పట్టడం గమనార్హం. సెప్టెంబర్‌లో ఓలా 23,695 స్కూటర్లను మాత్రమే విక్రయించింది. ఇంతకుముందు ఈ–స్కూటర్ మార్కెట్‌లో 50 శాతానికి పైగా వాటాను కలిగి ఉంది. ఇప్పుడు దాదాపు 27 శాతానికి తగ్గింది. గ్రామీణ మార్కెట్‌కు చేరుకోవడానికి స్థిరమైన వ్యాపార వృద్ధిని తీసుకురావడంలో తమ డి2సి మోడల్ చాలా విజయవంతమైందని ఓలా ఎలక్ట్రిక్ సీఎండీ భవిష్ అగర్వాల్ చెప్పారు. ఇప్పుడు నెట్‌వర్క్ పార్టనర్ ప్రోగ్రామ్ వారి డి2సి నెట్‌వర్క్ ప్రయోజనాలను మరింత వేగంగా విస్తరిస్తుందని భవిష్ అభిప్రాయపడ్డారు. ఎందుకంటే ఇందులో భాగస్వాములు తక్కువ పెట్టుబడితో చాలా వేగంగా వృద్ధి చెందుతారని తెలిపారు. కంపెనీ యాజమాన్యంలోని స్టోర్‌లు కంపెనీ విక్రయాలు మరియు సేవా నెట్‌వర్క్‌కు ప్రాతినిధ్యం వహిస్తుండగా, దేశంలోని పట్టణ, గ్రామీణ మార్కెట్‌లకు విస్తరించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.


# వారం రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఫట్



దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా రెండోరోజూ యుద్ధ భయాలు కొనసాగాయి. చమురు ధరలు ఒక్కసారిగా పెరగడం, విదేశీ మదుపర్లు తమ ఈక్విటీలను వెనక్కి తీసుకోవడం తదితర పరిణామాలు వారాంతంలోనూ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేశాయి. శుక్రవారం ఉదయం ఓ దశలో మార్కెట్లు పుంజుకున్న ప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత మళ్లీ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో తుదకు బిఎస్‌ఇ సెన్సెక్స్ 809 పాయింట్లు లేదా 0.98 శాతం పతనమై 81,688కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 200 పాయింట్లు లేదా 0.79 శాతం నష్టంతో 25,050 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్ల లాభపడి 83,368 గరిష్టాన్ని తాకగా మధ్యాహ్నం తర్వాత 81,533 కనిష్టాన్ని తాకింది. వరుసగా ఐదో సెషన్‌లోనూ మార్కెట్లు నష్టాలు చవి చూశాయి. వారాంతం సెషన్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధికంగా నష్టపోయాయి. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, టిసిఎస్ లాభపడ్డాయి. సెన్సెక్స్‌లో 2384 స్టాక్స్ క్షీణించగా, 1564 సూచీలు లాభపడగా, 106 షేర్లు యథాతథంగా ఉన్నాయి. ఈ వారంలో ఏ ఒక్క రోజూ సానుకూలత లేకపోవడంతో సెన్సెక్స్ 3,883 పాయింట్లు లేదా 4.5 శాతం క్షీణించగా.. ఎన్‌ఎస్‌ఇ 1,128 పాయింట్లు లేదా 4.3 శాతం పతనమయ్యింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ 7.31 శాతం పతనమై రూ. 2,771.50 వద్ద నమోదైంది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 4 మధ్య బిఎస్‌ఇ మార్కెట్ కాపిట లైజేషన్ రూ. 16.67 లక్షల కోట్లు హరించుకు పోయి. రూ. 461.26 లక్షల కోట్లకు పరిమితమైంది. గత మూడు సెషన్లలో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ. 3.65 బిలియన్ డాలర్ల (రూ. 30వేల కోట్లు పైగా) నిధులను తరలించుకుపోయారు. ఎఫ్‌ఐఐలు చైనా వైపు మొగ్గు చూపుతున్నాయి.

# సెబీ బాస్ చుట్టూ వివాదం..

సెబీ చీఫ్ మాధబి పురీ బచ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసింది. అక్టోబర్ 24న కమిటీ ముందు హాజరుకావాలని ఆదేశించింది. అదానీ వ్యవహారానికి సంబంధించిన సెబీ చీఫ్‌పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. దేశంలోని టాప్ రెగ్యులేటరీ అథారిటీల పనితీరును సమీక్షించాలని పీఏసీ నిర్ణయించింది. ఇందులోభాగంగానే ఈ సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది. మాధబితో పాటు ఆర్థికశాఖ, ట్రాయ్ అధికారులకు కూడా సమన్లు జారీ చేసింది. పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్, ట్రాయ్ ఛైర్‌పర్సన్ అనిల్ కుమార్ వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశం లేదని వారి తరపున సీనియర్ అధికారులు సమావేశానికి ప్రాతినిధ్యం వహిస్తారని కమిటీ సభ్యులు సూచనప్రాయంగా వెల్లడించారు. మాధబి చుట్టూ వివాదాలు అలముకున్న నేపథ్యంలో ఈ కమిటీ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత కొన్ని వారాలుగా సెబీ ఛైర్‌పర్సన్ పలు వివాదాల్లో చిక్కుకుంటూనే ఉన్నారు. మొన్నటివరకు అదానీ షేర్ల వ్యవహారంతో, ఐసీఐసీఐ బ్యాంక్ జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబీ అధికారులు చేసిన ఫిర్యాదులతో మరోసారి వివాదాల్లో నిలిచారు. బచ్ ఆధ్వర్యంలోని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబీ అధికారులే ఆమెపై ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్



రీసెర్చ్ మాధబితో పాటు ఆమె భర్త ధావల్ బచ్‌పై పలు ఆరోపణలు చేసింది. అవన్నీ తప్పుడు ఆరోపణలే అంటూ బచ్ దంపతులు వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇన్ని వివాదాలు చుట్టుముట్టిన నేపథ్యంలో పార్లమెంటరీ కమిటీ నుంచి సమన్లు రావడం గమనార్హం.

## నాకు మొదటి బ్లాక్ బస్టర్ పరుచూరి అందించారు

**మిస్టర్ సెలబ్రిటీకి ప్రభాస్ సపోర్ట్**




పాపులర్ రైటర్ పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు సుదర్శన్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'మిస్టర్ సెలెబ్రిటీ' రవికిశోర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్ మిస్టర్ సెలబ్రిటీ యూనిట్‌కు అందించిన స్పెషల్ విషెస్ టీంలో జోష్ నింపుతోంది. టీంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభాస్ ఓ సందేశాన్ని షేర్ చేశాడు. నాకు మొదటి బ్లాక్ బస్టర్ పరుచూరి వెంకటేశ్వర్ రావు అందించారు. పరుచూరి మనవడు సుదర్శన్ హీరోగా డెబ్యూ ఇస్తున్న సందర్భంగా ఆల్ ది బెస్ట్. మిస్టర్ సెలబ్రిటీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్న సుదర్శన్ గొప్ప విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా. తన కెరీర్‌లో విక్టరీలు విజయాలను అందుకుంటూ.. ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ప్రభాస్ విష్ చేశాడు. సోషల్ మీడియాలో ప్రభాస్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో వరలక్ష్మీశరత్‌కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు కీలక పాత్రల్లో నటించారు. ఆర్పీ సినిమాస్ బ్యానర్‌పై ఎన్.పాండురంగారావు, చిన్న రెడ్డయ్య నిర్మించిన ఈ చిత్రానికి వినోద్ యజమాన్య సంగీతం అందించాడు.

## జాన్వీలా చేయడం అసాధ్యం




'దేవర' సినిమాతో తనదైన అందం, అభినయంతో తెలుగు వారికి తెరపై పరిచయమైనా సితార జాన్వీ కపూర్. అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా ఈమె తెలుగు వారికి చాలా ప్రత్యేకం. ఇటీవల రీలీజైన పాన్ ఇండియా చిత్రం దేవరలో ఆమె హొయలు ఒలికించి అభిమానులని మంత్రముగ్దుల్ని చేసింది. అయితే ఆమె పాత్రకు సినిమాలో తగిన ప్రాముఖ్యతతో పాటు పెద్ద స్కోప్ లేదని విమర్శలొచ్చాయి. ఆమె పాత్రా నిడివిపై కూడా అసహనం వ్యక్తం చేశారు. కాగా ఓ బాలీవడ్ బ్యూటీ వీటిపై రియాక్టై జాన్వీని పొగడ్తలతో ముంచెత్తారు. ఇంతకీ ఆమెవరు.. ఏమంది అంటే.. ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే ఎదో ఒక వైరల్ కంటెంట్‌తో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంటారు. తాజాగా ఆమె నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్ కంట్రోల్ ప్రమోషన్లో ఆమె బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో జాన్వీ కపూర్ గురించి అడిగిన ఓ ప్రశ్నకి సమాధానమిస్తూ.. 'కమర్షియల్ సినిమాల్లో నటించడం సులభమని ప్రేక్షకులు భావిస్తారు. కానీ, అలాంటి సినిమాల్లో నటించడం అనేది ఒక కళ. జాన్వీ ఇటీవల వచ్చిన 'దేవర'లో అద్భుతంగా నటించారు. ప్రత్యేకించి 'చుట్టమల్లే..' సాంగ్‌లో ఆమె హావభావాలు చాలా బాగున్నాయి. ఒకే సమయంలో డ్యాన్స్‌లో అన్ని ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం కష్టం' అంటూ ఆకాశానికెత్తింది. ఇక తన కంట్రోల్ సినిమా గురించి మాట్లాడుతూ.. స్క్రిప్ట్ చదువుతున్నప్పుడు నేను ప్రేక్షకుడి కోణం నుంచి ఆలోచిస్తాను అందుకే ఈ కథను నమ్మి ప్రేక్షకుల ముందుకొస్తున్న అన్నారు. సినీ ఇండస్ట్రీలో ఎవరైనా ప్రయోగాలు చేస్తేనే ఎదుగుతారని చెప్పారు. కాగా ఈ మూవీలో అనన్య.. అవస్థి క్యారెక్టర్లో కనిపిస్తుండగా.. విహాన్ సుమత్ కీలకపాత్ర పోషించారు. స్క్రీన్ లైఫ్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ మూవీ కి సెన్సేషనల్ డైరెక్టర్ విక్రమాదిత్య మోత్వానీ దర్శకత్వం వహిస్తుండగా ప్రముఖ కమెడియన్ సుముఖి సురేష్ కథ అందించటం విశేషం.

## రామ్ చరణ్ - బుచ్చిబాబు ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.?



మెగా పవర్ స్టార్ రాంచరణ్ ప్రస్తుతం గేమ్ చేంజర్ అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రానుండగా.. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. చెర్రీ సరసన కియారా అద్వానీ నటిస్తుండగా.. థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా అనంతరం రామ్ చరణ్ ఉప్పెన ఫేం బుచ్చిబాబు సనతో ఒక సినిమా చేయబోతున్నాడు. ఆర్‌సీ16 వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు షూటింగ్ స్టార్ట్ చేస్తారా అని అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ చిత్రీకరణ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నవంబర్ 1 నుంచి రామ్ చరణ్, బుచ్చిబాబు సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. నవంబర్ 1 నుంచి 8 వరకు రామ్?చరణ్?తో పాటు కీలక నటీ నటులపై చిత్రీకరణ చేయబోతున్నారని సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమా కోసం రామ్ చరణ్ 100 కేజీలకు పైగా బరువు పెరగనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఉత్తరాంధ్రా బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు నిర్మిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఆస్కార్-విజేత %ూ.=%. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారు.

## ముందు జాగ్రత్త పడుతున్న కిరణ్ 'క'



హిట్లకన్నా ఫ్లాపులే కన్నా ఎక్కువ చూసి సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న కిరణ్ అబ్బవరం ఆశలన్నీ త్వరలో విడుదల కాబోయే 'క' మీదే ఉన్నాయి. ఇది తన మొదటి ప్యాన్ ఇండియా మూవీ.సస్పెన్స్ ఎలిమెంట్స్ తో పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ థ్రిల్లర్ లో హీరో పాత్ర పోస్ట్ మ్యాన్.ఒక గ్రామంలో జరిగే అనూహ్య సంఘటనల చుట్టూ అదిరిపోయే ట్విస్టులు ఉంటాయని టీమ్ సభ్యులు అంటున్నారు. ఆ మధ్య వచ్చిన విరూపాక్షకు రెండింతల థ్రిల్స్ ఉంటాయని ఊరిస్తున్నారు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్, లిరికల్ సాంగ్ ప్రేక్షకులకు బాగానే రీచ్ అయ్యాయి. ఇప్పుడు రిలీజ్ డేట్ బాకీ ఉంది.విశ్వసనీయ సమాచారం మేరకు 'క' ను అక్టోబర్ 31 థియేటర్లకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే ఆ టైంలో పోటీ బలంగా ఉంది. విశ్వక్ సేన్ 'మెకానిక్ రాకీ' ముందే ప్రకటించారు కానీ ఇప్పుడు వాయిదా పడొచ్చనే టాక్ కిరణ్ కు సానుకూలంగా మారుతుంది. దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' డేట్ మారకపోవచ్చు. దానికి అనుగుణంగానే బాలయ్య ఆన్ స్టాపబుల్ సీజన్ 3 ఎపిసోడ్ లో టీమ్ పాల్గొంది. సత్యదేవ్ 'జీబ్రా' మెల్లగా ఆసక్తిని పెంచుతోంది. వెరైటీ కాన్సెప్ట్ తో పాటు భారీ తారాగణం, రవి బస్రూర్ సంగీతం లాంటి ఆకర్షణలు బజ్ తీసుకొస్తున్నాయి. శివ కార్తికేయన్ 'అమరన్' సైతం రేసులో ఉంది.వీటి మధ్య 'క' తీసుకొస్తే ఖచ్చితంగా రిస్క్ అవుతుంది. అయితే మెకానిక్ రాకీ, లక్కీ భాస్కర్ లు తప్పుకోవచ్చనే సమాచారం ఉన్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా తన సినిమాని సిద్ధం చేసి పెట్టుకునే ఆలోచనలో కిరణ్ అబ్బవరం ఉన్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే నవంబర్ లో కంగువ వస్తుంది. తెలుగులోనూ భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారు.

## చిరంజీవి 'విశ్వంభర' నుంచి లేటెస్ట్ అప్‌డేట్



పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం ఈ సినిమాలో రెండు సాంగ్స్? షూటింగ్ మినహా అంతా పూర్తి అయినట్లు తెలుస్తోంది. ఇవి కూడా త్వరలోనే పూర్తి చేసి ఈ జనవరిలోనే సినిమాను దింపే సన్నాహాలు మేకర్స్ చేస్తున్నట్లుగా సమాచారం అందింది. ఇక మిగిలిన రెండు సాంగ్స్ ఏంటి అనేది చూసుకుంటే ఒకటి ఇంట్రో సాంగ్ కాగా.. మరోకటి ఐటమ్ సాంగ్ అని తెలుస్తుంది. మరోవైపు ఇప్పటికే డబ్బింగ్ పనులు మొదలు పెట్టిన ఈ సినిమా శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులకు రెడీ అవుతుంది. ఇప్పటికే సినిమా కోసం ఏకంగా 13 భారీ సెట్‌లతో ఓ ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించబోతున్నాడు. త్రిష ,ఆషికా రంగనాథ్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో కనిపింబోతున్నారు. ఈ సినిమాలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్టుగా టాక్. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఎంఎం కీరవాణి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.





# ఆరోగ్యం



## నీళ్లతో ఊహించని లాభాలు

ఆయుర్వేద పటికతో ఎన్నో లాభాలున్నాయి. దీనిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాగా రక్తహీనతను తగ్గించడంలో తోడ్పడుతుంది. మహిళలు పటిక బెల్లం తినడం వల్ల పీరియడ్స్‌లో వచ్చే సమస్యలకు చెక్ పెట్టొచ్చని ఆరోగ్యనిపుణులు చెబుతూనే ఉంటారు. కటికలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. తత్ఫలింగా బోన్స్ ను స్ట్రాంగ్‌గా ఉంచడంలో ఎంతో మేలు చేస్తుంది. కీళ్ళ, నడుము నొప్పులను కూడా దూరం చేస్తుంది

. సాయంత్రం బిగ్ రిలీఫ్.. అయితే ఉప్పును పోలి ఉండే ఈ పటిక వాటర్‌లో వేసుకుని స్నానం చేస్తే చాలా ఉపయోగలున్నాయని తాజాగా నిపుణులు చెబుతున్నారు. రోజంతా కష్టపడి పని చేసినవారు సాయంత్రం ఇంటికొచ్చాక పటిక నీళ్లతో స్నానం చేస్తే అలసట తగ్గుతుంది. అంతేకాకుండా నొప్పులు తగ్గుతాయి. అలాగే స్కిన్ బిగుతుగా మారుతుంది. కానీ ప్రతిరోజూ చేయకూడదు. వారానికి రెండు సార్లు చేయాలి. పటికను గోరువెచ్చని నీటిలో పటిక వేసుకుని స్నానం చేయాలి. పటిక వాటర్ లో వేసి స్నానం చేస్తే శరీరంలోని వాపులు తగ్గుతాయి. చర్మం చికాకుగా ఉన్న, చర్మం మంటగా ఉన్న, ఎర్రగా అయినా ఈ వటిక వాటర్ బాగా ఉపయోగపడతాయి అలాగే కాలుష్యం కారణంగా బాడీ దుర్వాసన వస్తే.. ఈ సమస్యను దూరం చేస్తుంది. వటికలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు శరీరం నుంచి బ్యాక్టీరియాను తొలగిస్తుంది.

## బాడీ షేప్‌నే మార్చేసే ఆహారాలు..




ఆరోగ్యంగా ఉండాలంటే తగిన ఆహారం తీసుకోవాల్సిందే. పరోక్షంగా అందాన్ని పెంచడంలోనూ ఇందులోని పోషకాలు, విటమిన్లు ఉపయోగపడతాయి. అలాగే అనారోగ్య కరమైన ఫుడ్స్ తీసుకునే అలవాటు సన్నగా, ముద్దుగా ఉండే మీ బాడీ షేపును..గరుకుగా, బొద్దుగా మార్చే అవకాశం ఉంటుందని ఫిట్‌నెస్ నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా ఫ్రెంచ్ ఫ్రైస్, హై షుగరింగ్ డ్రింక్స్ అధిక బరువును పెంచడం ద్వారా మీ శరీరాకృతిలో మార్పులకు దారితీస్తాయి. కాబట్టి వెయిట్ తగ్గాలంటే ఎలాంటి ఆహారాలు తినకూడదో ఇప్పుడు చూద్దాం. ఫాస్ట్ ఫుడ్ : ఫాస్ట్‌ఫుడ్ టేస్టీగా ఉంటుందని చాలా మంది తినడానికి ఇష్టపడుతుంటారు. ఎప్పుడో ఒకసారి అయితే పర్లేదు కానీ.. ఎక్కువగా అదే తింటుంటే మాత్రం అధిక బరువు పెరుగుతారని నిపుణులు చెప్తున్నారు. అలాగే చిప్స్, కుకీలు, స్వీటెనర్లు, ఎక్కువగా నూనెలో వేయించిన పదార్థాలు వంటి జంక్‌ఫుడ్స్ తినడం మీ బాడీ షేపును మార్చేయగలవని నిపుణులు అంటున్నారు. 2011 నాటి ఒక అధ్యయనం ప్రకారం.. పొటాటో చిప్స్ తరచుగా తినడం అధిక బరువుకు దారితీస్తుంది. షుగరింగ్ డ్రింక్స్ : అధిక చక్కెరలు కలిగిన కూల్ డ్రింక్స్, సోడా వంటివి తరచుగా తాగినా అధిక బరువు సమస్యకు దారితీస్తాయని 2022 నాటి పరిశోధనల్లో వెల్లడైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇవి ఆకలి తీర్చకపోగా కేలరీలను పెంచుతాయని, జీవక్రియలో ప్రతికూల మార్పులను ప్రేరేపిస్తాయని నిపుణులు చెప్తున్నారు. కాబట్టి దూరంగా ఉండటం మంచిది.ఫ్రెంచ్ ఫ్రైస్ : ప్రస్తుతం చాలా మంది ఫ్రెంచ్ ఫ్రైస్ తినేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఫ్రైడ్ చికెన్, నూడుల్స్, మంచూరియా, కట్లెట్ వంటి ఆహారాల్లో అధిక కేలరీలు, అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవన్నీ కాలక్రమేణా అధిక బరువుకు, శరీరాకృతిలో మార్పునకు దారితీస్తాయి. బ్రెడ్ అండ్ పాస్తా : నిజానికి ఇవి రెండు కూడా అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలే. ఒక అధ్యయనం ప్రకారం రోజుకూ రెండు బ్రెడ్ స్లైస్.. అంటే దాదానె 120 గ్రాముల వరకు తినడం కంటిన్యూ చేస్తే.. మీరు ఎంత సన్నగా ఉన్నా.. కొన్ని రోజుల తర్వాత లావెక్కే అవకాశం ఉంటుంది. వీటిలో ఉండే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడం ద్వారా సాధారణ వ్యక్తులు కూడా 40 శాతం అధిక బరువు పెరిగే చాన్స్ ఉంటుందని ఫిట్‌నెస్ నిపుణులు పేర్కొంటున్నారు. అధిక కొవ్వులు : హైఫ్యాట్స్ కలిగి ఉండే ఆహారాలు కూడా శరీరంలో మార్పులకు దోహదం చేస్తాయి. ముఖ్యంగా నూనెలో అధికంగా వేయించిన మాంసాన్ని తినడం రిస్క్‌ను పెంచుతుంది. ఎందుకంటే వీటిలో ఎక్కువ కేలరీలతో పాటు శ్యాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయని నిపుణులు చెప్తున్నారు. ఇవి వెయిట్ తగ్గించే ప్రక్రియను అడ్డుకోవడంతో పాటు అధిక బరువును ప్రేరేపిస్తాయి. తరచుగా తింటే శరీరాకృతిని మార్చేస్తాయని, సన్నగా ఉన్నవారు కూడా బొద్దుగా మారుతారని నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి పైన పేర్కొన్న ఐదు ఆహారాలకు దూరంగా ఉండటం మంచిదని చెప్తున్నారు.

## శీతాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి



వివిధ కాలాల్లో వాతావరణంలో మార్పులతో పాటు కొన్ని ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. మేము ఇప్పుడు వర్షాకాలం ముగింపులో ఉన్నాము. మరికొద్ది నెలల్లో శీతాకాలం ప్రారంభం కానుంది. ఈ సీజన్ లో శరీరాన్ని జలుబు నుంచి మాత్రమే కాకుండా అనేక రకాల వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి కూడా కాపాడుకోవాలి. వాతావరణ మార్పుల సమయంలో తరచుగా అనారోగ్యానికి గురయ్యే పిల్లలు , వృద్ధులు, శీతాకాలంలో ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. అందుకే సీజన్ ప్రారంభం కాకముందే శరీరాన్ని సిద్ధం చేసుకోవడం మంచిది. చలికాలంలో వచ్చే వ్యాధులు, ఇన్ఫెక్షన్లతో పోరాడాలంటే ఇప్పటి నుంచే రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఇందుకోసం కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇన్‌ఫెక్షన్‌లతో పోరాడి శరీరాన్ని లోపలి నుంచి బలోపేతం చేసే ఐదు ఆహారాలు ఏవో ఈరోజు తెలుసుకుందాం. 1. పసుపు: పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పసుపు కూడా చలికాలంలో పాలతో కలిపి తాగడం మంచిది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. పప్పులు లేదా కూరగాయలతో చేసిన ఆహారాలలో పసుపును చేర్చాలి. 2. పాలకూర: పాలకూరలో విటమిన్ ఎ, సి , కె పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచేవే. చలికాలంలో పాలకూరతో చేసిన కూరలు తింటే రోగనిరోధక శక్తి బలపడుతుంది. 3. అల్లం: అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ , యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని వంటలో ఉపయోగిస్తే శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అల్లం టీ లేదా కషాయాలలో కూడా తీసుకోవచ్చు. అల్లం ముక్కను నేరుగా నమలడం వల్ల ఆరోగ్యానికి కూడా మంచిది. చలికాలంలో చలి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. 4. బాదం: బాదంలో విటమిన్ ఇ, ఫైబర్ , రోగనిరోధక శక్తిని పెంచే ఇతర పోషకాలు ఉంటాయి. ప్రతిరోజూ ఒక గుప్పెడు బాదంపప్పు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా ఎనర్జీ లెవల్స్ కూడా మెరుగవుతాయి. చలికాలంలో నానబెట్టిన బాదంపప్పులను తినడం మంచిది. ఫలితంగా, శరీరం ఈ పోషకాలను బాగా గ్రహిస్తుంది. 5. నిమ్మరసం: నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచే ముఖ్యమైన పోషకం. చలికాలంలో నిమ్మరసం తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంతో పాటు రోగ నిరోధక శక్తి కూడా బలపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం తాగడం మంచిది.

## రాత్రిపూట ఆందోళన పెరిగితోందా?



అది ఏ సమస్య అయినా సరే.. దాని తాలూకు బాధలను చాలా మంది వ్యక్తులు రాత్రిపూట పడుకునే ముందు లేదా మధ్యలో నిద్రమేల్కొన్నప్పుడు ఫీల్ అవుతుంటారు. ముఖ్యంగా యాంగ్జైటీ, డిప్రెషన్ వంటి రుగ్మతలు రాత్రిళ్లు మరింత ఇబ్బందిగా అనిపిస్తుంటాయి. అయితే ఇందుకు ప్రత్యేక కారణం ఉందంటున్నారు మానసిక నిపుణులు. ఏంటంటే.. సంతోషాలైనా, బాధలైనా ప్రశాంతంగా ఫీలయ్యేందుకు రాత్రి సమయంలోనే విశ్రాంతి ఎక్కువగా దొరుకుతుంది. పైగా దృష్టి మరల్చలేని ఆందోళన కలిగించే విషయాలు ఒక్కసారిగా గుర్తుకురావడం వల్ల కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ రిలీజ్ అవుతుంది.

కాబట్టి ఓ వైపు ఆందోళన, దానిని ఎదుర్కొనేందుకు అవసరమైన హార్మోన్ల మధ్య ఏర్పడే రసాయనిక చర్యలు, మానసిక సంఘర్షణకు దారితీస్తాయి. దీంతో రాత్రిపూట ఆందోళన మరింత పెరిగిపోతుంది అంటున్నారు నిపుణులు. మీరు ప్రశంతంగా నిద్రపోదాం అనుకుంటారు. కానీ బెడ్‌పై వాలగానే కొంత కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తుకు వస్తాయి. అప్పులు, తగాదాలు, అనారోగ్యాలు, ఇతరులతో, సామాజిక పరిస్థితుల్లో మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు ఆలోచనల రూపంలో వెంటాడుతుంటాయి. దీంతో ఆందోళన పెరిగిపోతుంది. ఆ సమయంలో గుండె వేగం సాధారణంకంటే పెరగడం, కండరాలు బిగుసుకుపోయిన అనుభూతి కలుగుతాయని నిపుణులు చెప్తున్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా కూడా అనిపించవచ్చు. నుదుటిపైన, అరచేతుల్లో చెమటలు పడుతుంటాయి.

ఈ లక్షణాలు కనిపిస్తే మీరు రాత్రి ఆందోళనతో బాధపడుతున్నట్లు గుర్తించి అలర్ట్ అవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. వారానికి మించి ఈ విధమైన ఆందోళనతో మిమ్మల్ని వేధిస్తుంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా మానసిక వైద్య నిపుణులను సంప్రదించడం ఉత్తమం.

## చింతపండు రసంతో అద్భుతమైన ప్రయోజనాలు



భారతీయ వంటకాలలో ఉపయోగించే వాటిలో చింతపండు కూడా ఒకటి. చింతపండు కాస్త తీయతీయగా కొంచెం పుల్లపుల్లగా అనిపిస్తూ ఉంటుంది. చాలామందికి చింతపండు పేరు చెప్పగానే చాలు నోట్లో నీళ్లు ఊరుతూ ఉంటాయి.ఎక్కువగా చిన్నప్పుడు ఈ చింతపండులో కొంచెం జీలకర్ర ఉప్పు వేసుకొని దంచుకొని తినేవారు. ఈ చింతపండును ఆహారంలో కూడా వినియోగిస్తూ ఉంటారు.. ముఖ్యంగా కొన్ని చింతపండుతోనే తయారు చేస్తూ ఉంటారు. చింతపండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా కలుగుతాయి. మీకు తెలుసా చింతపండు వల్ల మాత్రమే కాకుండా చింతపండు గుజ్జు లేదా రసం వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట.మరి చింతపండు రసం తీసుకోవడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. చింతపండు రసంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో యాంటీఆక్సిడెంట్లు , మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది. అలాగే రక్తాన్ని శుద్ధి చేస్తుంది. యాంటీ డయాబెటిక్, కళ్ళు , చర్మానికి మంచిదని చెబుతున్నారు. చింతపండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది బలమైన రోగనిరోధక వ్యవస్థ, ఆరోగ్యకరమైన చర్మం, గాయం నయం అవడానికి కీలకంగా పనిచేస్తుంది. అదనంగా, చింతపండు థయామిన్, రిబోఫ్లావిన్ ,నియాసిన్ వంటి ముఖ్యమైన మొత్తంలో బి విటమిన్లను అందిస్తుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలను కూడా అందిస్తుందని చెబుతున్నారు. అదేవిధంగా చింతపండులో పాలీఫెనాల్స్ , ఫ్లేవనాయిడ్స్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి తగ్గింపు కణాల నష్టాన్ని నిరోధించడంలో సహాయపడుతుందని, క్యాన్సర్‌తో సహా దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు. చింతపండు రసం తరచుగా వినియోగించడం వల్ల వినియోగం హృదయ ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుంది. ఇది అధిక ఫైబర్ కంటెంట్, యాంటీఆక్సిడెంట్ల కారణంగా చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు. చింతపండు రసం తాగడం అనేది మీ రోజువారీ మెగ్నీషియం అవసరాలను తీర్చడానికి అనుకూలమైన మార్గం అని ఇది కేవలం నిర్ధారించింది. కొత్తవారికి, ఈ ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుంది, గుండె లయను, కండరాల సంకోచాన్ని నియంత్రిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుందని చెబుతున్నారు.

## ముఖంపై ఫ్యాట్ పెరిగిందా ?

జీవన శైలిలో మార్పుల కారణంగా ప్రస్తుత రోజుల్లో బరువు సమస్య సమస్యతో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. శరీరాకృతి మారడం వల్ల అందాన్ని కోల్పోతారు. ఇక కామన్ గా బరువు పెరిగినప్పుడు ఫేస్ కూడా లావుగా కనిపిస్తుంది. దీంతో చాలా మంది తెగ ఫీల్ అయిపోతుంటారు. ముఖ్యంగా అమ్మాయిలైతే మరి ఎక్కువగా ఫేస్ గురించి దిగులు చెందుతారు. పైగా ఇంకో వారం రోజుల్లో తెలంగాణ పెద్ద పండుగ అయిన బతుకమ్మ రాబోతుంది. కొత్త బట్టలు వేసుకుని అందంగా ముస్తాబయ్యాక స్మార్ట్ ఫోన్లలో ఫొటోలు దిగితే ముఖం మందంగా కనిపిస్తుంది. కాగా ఫేస్ ఫ్యాట్ తగ్గించి.. అందంగా కనిపించాలంటే ఈ ఈజీ టిప్స్ ఫాలో అయితే చాలు. అవేంటో ఇప్పుడు చూద్దామా. శరీరంలో వాటర్ శాతం తక్కువగా ఉంటే ఫేస్ పై కొవ్వు పెరుగుతుంది. సరైన నిద్ర లేకపోవడం, అసమతుల్యమైన ఆహారపు అలవాట్ల కారణంగా, హార్మోన్లలో మార్పులు వంటివి ముఖంపై ఫ్యాట్ పెరుగుతుంది. కూల్ వాటర్ తో ఫేస్ కడగండి. దీంతో బ్లడ్ సర్కులేషన్ సక్రమంగా జరుగుతుంది. ఒక క్లాత్ తీసుకుని ఐస్ ముక్కల్ని అందులో వేసి.. ఫేస్ పై మసాజ్ లాగా చేసుకోండి. దీంతో వాపు తగ్గుతుంది. అలాగే దోస ముక్కల్ని పేస్ట్‌లా చేసి ఫేస్ పై అప్లై చేయండి. దీంతో కళ్ల చుట్టూ వాపును తగ్గించడంలో మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉండే గ్రీన్ టీ బ్యాగ్ లను చల్లార్చి ఫేస్ పై కాసేపు అలా ఉంచండి. అలోవెరా జెల్ ను ముఖానికి రాసుకుంటే వాపు తగ్గుతుంది. దీనిలో పోషకాలు వాపు తగ్గించడంలో మేలు చేస్తాయి. కేవలం వాపు మాత్రమే కాకుండా ఎన్నో లాభాలు కూడా ఉన్నాయి. ఆహారంలో ఉప్పు వాడకాన్ని తగ్గించండి. ఈ చిట్కాలు వరుసగా వారం రోజులు కనుక ఫాలో అయితే మీ అనుకున్న మీ ముఖ అందం మీ సొంతం అవుతుంది.

## విటమిన్ డి లోపం పిల్లలలో రికెట్స్ ప్రమాదాన్ని పెంచుతుంది..!

మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మనకు అన్ని పోషకాలు అవసరం, ఒక్క పోషకాహారం లోపిస్తే అనేక సమస్యలు వస్తాయి. శరీరానికి అవసరమైన విటమిన్ డి విటమిన్ డి. ఇది మన శరీరం యొక్క ఎముకలు , దంతాలను ఆరోగ్యంగా , బలంగా ఉంచడానికి చాలా ముఖ్యమైనది. సూర్యుని కిరణాల నుండి మనకు విటమిన్ డి లభిస్తుంది , శరీరంలోని కాల్షియం దానిని గ్రహించి ఎముకలను బలపరుస్తుంది. అందువల్ల, విటమిన్ డిని గ్రహించడానికి, మన శరీరంలో తగినంత కాల్షియం ఉండాలి. కానీ నేడు రోజంతా ఏసీ గదుల్లో పని చేస్తుంటే సూర్యకాంతి అంతంత మాత్రంగానే ఉంది, సాధారణంగా పిల్లల పరిస్థితి కూడా ఇదే. నేడు భారతదేశ జనాభాలో సగం కంటే ఎక్కువ మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు , ఇది చాలా తీవ్రమైన ఆరోగ్య సమస్యగా అభివృద్ధి చెందడానికి కారణం ఇదే. దేశంలోని అనేక ప్రైవేట్ ఆసుపత్రులలో నిర్వహించిన సర్వే ప్రకారం, పిల్లలలో విటమిన్ డి లోపం రికెట్స్ ప్రమాదాన్ని పెంచుతోంది. రికెట్స్‌లో, మీ ఎముకలు చాలా బలహీనంగా, మృదువుగా మారతాయి , ఎముకలు అభివృద్ధి చెందలేవు, దీని కారణంగా చిన్న షాక్‌కి కూడా ఎముకలు విరిగిపోతాయనే భయం ఉంటుంది. భారతదేశంలో, 0 నుండి 14 సంవత్సరాల పిల్లల జనాభాలో 18.6 శాతం మంది ప్రస్తుతం విటమిన్ డి సమస్యతో బాధపడుతున్నారు. ఈ సర్వే ప్రకారం, 0–10 సంవత్సరాల పిల్లలలో 46 శాతం మంది రికెట్స్‌తో బాధపడుతున్నారు. రికెట్స్‌కు ప్రధాన కారణం దీర్ఘకాలిక విటమిన్ డి లోపం. ఏడాది పొడవునా సూర్యరశ్మి ఉండే భారతదేశం వంటి దేశంలో, జనాభాలో ఎక్కువ మంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారంటే అతిశయోక్తి. సర్వే ప్రకారం, ప్రతి 5 మందిలో ఒకరు విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. విటమిన్ డి లోపానికి చాలా కారణాలు ఉన్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794